**Volume 12, Issue 9(4), September 2023**

# INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH

Editor in Chief
**Dr.K.Victor Babu**

Special Issue of Conference
**Volume 12, Issue 9(4), September 2023**

**Published by**
Sucharitha Publications
48-12-3/7, Flat No: 302, Alekya Residency
Srinagar, Visakhapatnam – 530 016
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

# CSTS GOVT KALASALA

ఛత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

జంగారెడ్డిగూడెం

**స్వర్ణోత్సవ సంబరాలు** (15-9-2023 నుండి 15-9-2024)

## ఒకరోజు అంతర్జాతీయ అంతర్జాల/ప్రత్యక్ష సదస్సు

తేది: **29-09-2023.**

**అంశం:**

## "ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న కోణాలు"




నిర్వహణ

**తెలుగు శాఖ**

**CSTS ప్రభుత్వ కళాశాల**

# ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న కోణాలు

## అంతర్జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

(తేది: 29-09-2023)

ప్రధాన సంచాలకులు

**డా. యస్. ప్రసాద బాబు.**

ప్రిన్సిపాల్

ప్రధాన సంపాదకుడు

**డా. జి. వెంకట లాల్**, తెలుగు శాఖాధ్యక్షులు


సంపాదక మండలి

శ్రీ. పి. నాగేశ్వర రావు, తెలుగు అధ్యాపకుడు

శ్రీ. బి. శ్రీనివాస్ రావు, వైస్ ప్రిన్సిపాల్

శ్రీ యు. వెంకటాచార్యులు,, రసాయన శాస్త్ర శాఖ అధ్యక్షులు

డా. సి హెచ్ బద్రి నారాయణ, గణిత శాస్త్ర శాఖ అధ్యక్షులు

డా. ఎం. మధు, రసాయన శాస్త్ర అధ్యాపకులు

డా. జి. శ్రీనివాసరావు, ఆంగ్ల శాఖ అధ్యక్షులు

శ్రీ పి. సన్యాసిరావు, ఆంగ్ల శాఖ అధ్యాపకులు

డా. కె. ఉత్తమ్ సాగర్, వాణిజ్య శాస్త్ర శాఖ అధ్యక్షులు

శ్రీ బి. అశోక్, చరిత్ర శాఖ అధ్యక్షులు

శ్రీమతి టి. ఝాన్సీ, వృక్షశాస్త్ర శాఖ అధ్యక్షురాలు



**తెలుగు శాఖ**

చత్రపతి శివాజీ త్రి శతజయంతి డిగ్రీ కళాశాల, జంగారెడ్డిగూడెం, ఆంధ్ర ప్రదేశ్

| | | |
|---|---|---|
| 19. | హైకూ కవిత్వం - ఒక పరిశీలన.<br>డా. టి. ఆశీర్వాదం. | 105 |
| 20. | గుండవరపు లక్ష్మినారాయణ గారి కళాకేళి - వర్ణనలు.<br>డా. పి. విజయలక్ష్మి. | 110 |
| 21. | డా. సుంకర గోపాలయ్య మా నాయన పాట - ప్రగతి వాద దృష్టి.<br>డా. యన్. సుజాత. | 114 |
| 22. | తెలుగు భాషాభివృద్ధిలో సాహిత్య పత్రికలు.<br>డా. పి. వెంకటరమణ. | 119 |
| 23. | ఆధునిక జానపదగేయం భావచిత్రణము.<br>ఆర్. జితేంద్ర కుమార్. | 130 |
| 24. | ఇది దీర్ఘ కవితల ఋతువు.<br>డా. సుంకర గోపాలయ్య. | 134 |
| 25. | మనో వైజ్ఞానిక నవలగా చివరకు మిగిలేది<br>డా. జి. శ్రీనివాస్. | 139 |
| 26. | ఆధునిక తెలుగు సాహిత్యంలో సాంకేతికత - దాని ఆవశ్యకత.<br>కైపు ఎర్రా రెడ్డి. | 141 |
| 27. | వీరేశలింగం స్వతంత్ర సాంఘిక నాటకాలు - సామాజికాంశాల విశ్లేషణ.<br>పేరం అమృత రావు. | 149 |
| 28. | నానీలు కవితాత్మకత.<br>డా. తన్నీరు సురేస్ | 153 |
| 29. | ఆధునిక సాహిత్యంలో ప్రక్రియలు.<br>డా. దారిసెట్టి లక్ష్మీ నరసింహం. | 159 |
| 30. | రాయలసీమప్రాంతం ముస్లిం కథలు - సాంస్కృతిక జీవనం.<br>మొహమ్మద్ నౌరిన్. | 164 |
| 31. | గజ్జెల మల్లారెడ్డి గేయ సాహిత్యం - అభ్యుదయ భావాల విశ్లేషణ.<br>గందం అశోక్ కుమార్. | 169 |
| 32. | దళిత సాహిత్యం - సామాజికత.<br>నోసిన వెంకటేశ్వర్లు. | 174 |
| 33. | ఆధునిక తెలుగు కవిత ప్రక్రియ. - హైకులు.<br>ముళ్లగూరు మానస. | 180 |
| 34. | భారత స్వాతంత్రోద్యమ కాలంలో - ఉన్నవ లక్ష్మీ బాయమ్మ పాత్ర.<br>బి. మాధవి లత. | 185 |
| 35. | చిలుకూరు దేవపుత్ర రచనలలో - కరువు చిత్రణ.<br>కె. సంగాలు. | 189 |
| 36. | ఆధునిక సమాజానికి అభ్యుదయ మార్గదర్శి గురజాడ.<br>వి. యోగీశ్వర రావు. | 193 |
| 37. | శ్రీ శ్రీ దేశ చరిత్రలు - అభ్యుదయ దృక్పథం.<br>డా. బూర్గుల స్వరూప. | 198 |

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.89
www.ijmer.in

# హైకూ కవిత్వం – ఒక పరిశీలన.

డా,, టి.ఆశీర్వాదం

ఆంధ్రోపన్యాసకులు

పిఠాపురం రాజా ప్రభుత్వ అటానమస్ కళాశాల

కాకినాడ.

హైకూ అనే ప్రక్రియ జపాన్ ప్రభావంతో తెలుగు సాహిత్యంలోనికి వచ్చింది. చిట్టి పొట్టి కవితలతో అందంగా ఉండే ప్రక్రియ 'హైకూ'. ఇందులో తాత్విక ,చారిత్రక, సామాజిక అంశాలు చోటుచేసుకున్నాయి."ఆత్మ ప్రకృతుల కలయిక లో సిద్ధించే దర్శనాన్ని అభివ్యక్తం చేయటానికి హైకూ సరైన రూపమనీ, హైకూ అనుభవం వంటి ఆత్మికావిష్కృతి కొన్ని క్షణాలకన్న ఎక్కువసేపు నిలువదనీ, దాని అభివ్యక్తికి మూడు పాదాల హైకూ సరిపోతుందనీ జపనీయుల విశ్వాసం. అది నిజం కూడా. ఈ విధంగా హైకూ అనేది ఒక కవితా ప్రక్రియగానూ, ఆ ప్రక్రియారూపం (ఛందస్సు) గానూ అనువర్తితమైనది.

హైకూ జపాన్ వారి 'జెన్ బౌద్ధం'లో నుంచి 'తెలుగు సాహిత్యం'లోకి వచ్చింది. జెన్ అంటే ధ్యానం. జపాన్ దేశంలో పుట్టిన ఈ ' హైకూలు 'తాత్త్విక పునాది 'జైన్ బౌద్ధం', ' బో ధిధర్మ' 'జైన్ తత్త్వం జపాన్ స్ లో ప్రవేశించిన కొంతకాలానికి ఆ తాత్విక భూమిక ఆధారంగా 'హైకూ 'కవితాసృష్టి క్రీ.శ.14వ శతాబ్దంలో జరిగింది. 17వ శతాబ్దంలో బషో ( Matsuo Basho 1644-1694) హైకూ పితామహుడిగా పేరు పొందాడు. బషో వల్ల ప్రభావితులైన 18వ శతాబ్దంలోని హైకూ కవులు బుసోన్(Tenigerchi Buson 1726-1794) ఇస్సా ( Kobayashi issa 1763-1823) గేనిషా ర్యోటాలు మొదలైన వారు ఆ తర్వాత 19వ శతాబ్దంలో మసాకాషికి ' హైకూ ' కవిత్వం రాశారు. ఇతని కాలంలోనే ' హైకూ ' మంచి ఆదరణ లభించింది. జైన్ తత్త్వాన్ని ఆధారంగా చేసుకుని జపాన్ కవులు ' హైకూ ' లు రాశారు. క్రీ.శ. 14వ శతాబ్దంలో 'జైన్ బౌద్ధులు' తమ బౌద్ధ మత సిద్ధాంతాలకు అనుగుణంగా ఒక నూతన ప్రక్రియను నిర్మించుకున్నారు. అదే హైకూ.

హైకూ ప్రక్రియకు కొన్ని ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి. అవి 1. ప్రాకృతిక ప్రేరణ, 2. పద చిత్రం- అనుభూతి, 3. లక్షణ వ్యంజనాభివ్యక్తి,4. ఝుతిటి స్ఫూర్తి, 5. సార్వకాలీనత,6. ఒకే కాలం-ఒకే స్థలం. 6. అమూర్త భావాల మూర్తికరణ, 8. అల్పంలో అనల్పాభివ్యక్తి, 9. కొత్త కోణంలో ప్రకృతి దర్శనం.

హైకూ ను గూర్చి ప్రముఖులు తమ అభిప్రాయాలను ఈ క్రింది విధంగా వివరించారు:

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.89
www.ijmer.in

" హైకూ అంటే జీవితాన్ని గాఢంగా, తీవ్రంగా, మనః పరిపూర్ణ అస్థిత్వంలో అనుభవించడం; 'హైకూ' అనేది ఒక మనః స్థితి, అది మనమంతా అలవరచుకోవాల్సిన ఆరోగ్యకరమైన మానసిక వైఖరి; 'హైకూ ' రాయడం అంటే తన పరిసరాలతో సామ్రాస్యంగా జీవించటం నేర్చుకోవడమే; ' హైకూ ' మనిషి హృదయాన్ని తెరుస్తుంది. తెరవటమే కాదు, సకల ప్రపంచాన్నీ మన హృదయంలోనికి ప్రవేశపెడుతుంది; కవి ప్రకృతిలో తాదాప్యం చెందినప్పుడు కలిగిన అనుభూతిని వ్యక్తీకరించే సంక్షిప్త కవితల్ని ' హైకూ' అని అంటారని " ఇస్మాయిల్ గారు అన్నారు.

"ప్రకృతిలోని, మానవ ప్రకృతిలోని అతి సున్నితమైన ప్రకంపనలని పద చిత్రాలుగా దర్శించేది ' హైకూ' ; దృశ్యానికీ, అదృశ్యానికీ, శబ్దానికీ, నిశ్శబ్దానికీ, మధ్య సున్నితమైన సరిహద్దు రేఖ ' హైకూ ' ; అంటే ఒక పదచిత్రం. ఆ పద చిత్రం సున్నితమైన అనుభూతి, ఆ అనుభూతి అంతరాంతరాల్లో హృదయం మేల్కొన్న అనుభవాన్ని కలిగించాలి; ' హైకూ ' రాయటం సులువే. మంచి'హైకూ ' రాయటం మరీ సులువు. 'హైకూ ' కవి కావటమే కష్టం" అని బి.వి.వి.ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

" ' హైకూ ' తన మూడు పాదాలతో సమస్త లోకవృత్తాన్ని ఆవరించగల త్రివిక్రమ పరాక్రమం గల ప్రక్రియ" అని ఆచార్య కాత్యాయనీ విద్మహే గారు అన్నారు.

" ' హైకూ ' రావాలి కానీ, రాయాలి అనుకోవడం పొరపాటు ' హైకూ 'అంటే క్షణంలో యుగాన్ని దర్శించడం" అని అద్దేపల్లి రామ్మోహన్ రావు గారు అన్నారు.

" నిజమైన' హైకూ 'మానవ పంచేంద్రియానుభవాన్ని ప్రకృతి శక్తులతో సంలీనం చేస్తుందని' ఆవంత్స సోమ సుందర్ గారు అన్నారు.

"విశేష అనుభవం నుంచి సార్వత్రిక సత్యాన్ని మనుసులకు తీసుకెళ్తుంది " హైకూ ' "అని మంతెన సత్యనారాయణ రాజు గారు అన్నారు.

" ' హైకూ 'ను అందరూ ఎందుకు ఇష్ట పడ్డారంటే..... ఒకే ఒక భావాన్ని వ్యక్తం చేయడం ' హైకూ 'లక్షణం. 'హైకూ 'ఒక ప్రతీకను ఆశ్రయించి ఉండాలి. ఒక అనుభవాన్ని తెలపాలి" అని ప్రసేన్ గారు అన్నారు.

' హైకూ 'అంటే క్షణంలో యుగాన్ని దర్శించడం అని అర్థం. కవిత్వం.... రచనలు..... సాహిత్యం పండితులకే తప్ప మనకెందుకులే అనుకునే దశలో సామాన్యులను సైతం 'హైకూ'లు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.9.89
www.ijmer.in

ఆకట్టుకుంటున్నాయి. " 'హైకూ 'అనే పదం 20వ శతాబ్దానికి చెందిన పదం అయినప్పటికీ, 'బషో 'రాసినప్పడవి ' హైకూ 'ను రెంగాలుగా పిలువబడ్డప్పటికీ అతని ఏ ఒక్క కవితను తీసుకున్నా అది ' హైకూ 'లక్షణాలన్నిటికీ పరిపూర్ణ ఉదాహరణగా నిలుస్తుందని" వాడ్రేవు చినవీరభద్రుడు గారు పరిశోధనాత్మకంగా వివరించారు.

'హైకూ 'గురించి తెలుసుకోవలసినవి ముఖ్యంగా మూడు అంశాలు ఉన్నాయి. ప్రఖ్యాత 'హైకూ 'పండితుడు ఫాబియస్ బోవర్స్ ఆ మూడు అంశాల్ని ' ఏమిటి, ఎక్కడ, ఎప్పుడు' అన్నాడు. ఈ మూడు కలిసి' హైకూ ' కొక సందర్భాన్నిస్తాయి. సందర్భ సూచికం గాని వాక్యం ఎంత రమణీయంగా ఉన్నాఅది ' హైకూ ' కాలేదు.

1991లో ఆంధ్రజ్యోతి (దినపత్రికలో) వానాకాలం ' హైకూలు 'అనే పేరుతో ఇస్మాయిల్ గారు రాశారు. డా,, పెన్నా శివరామకృష్ణ గారు 1991లో 'రహస్య ద్వారం' అనే హైకూ కవితా సంపుటిని ప్రచురించారు. తెలుగులో తొలి హైకూ సంపుటి ఇదే. వీరితోపాటు బి.వి.వి. ప్రసాద్, లలితానందాప్రసాద్, శిరీష, మాకివీడు సూర్య భాస్కర్, కె. రామచంద్రారెడ్డి, ఆకొండి శ్రీనివాస రాజారావు, నల్లా నరసింహమూర్తి, శంకర నారాయణరావు, పత్తిపాక మోహన్, రత్నమాల, జి. గోపాలయ్య, కత్తుల కిషోర్ కుమార్, డా,, రావి రంగారావు, డా,,ఎస్. శైలజ, శ్రీనివాస గౌడ్ ఆర్..వి.యస్. భరద్వాజ, చిమ్మపూడి శ్రీ రామమూర్తి, డా,, తల తోటి పృథ్వీరాజ్, బి. వెంకట్రావు, డా,, గుమ్మా సాంబశివరావు, మహమ్మద్ షఫీ, ఆర్.ఎల్.స్వామి, మంతెన సూర్యనారాయణ రాజు, గుడిమెట్ల గోపాలకృష్ణ, మొదలైన వారు సాహితీ వినీలాకాశంలో హైకుల మెరుపులు మెరిపిస్తున్నారు.

హైకులో మొదటి పాదంలో ఐదు, రెండో పాదంలో ఏడు, మూడవ పాదంలో ఐదు, చొప్పున పదిహేడు మాత్రలు (సిలబుల్స్) ఉంటూ, మూడు పాదాలు ఒకే భావాన్ని, ఒకే అనుభూతిని ఇచ్చేవిగా ఉంటాయి. కానీ తెలుసుకోవాల్సిందేమిటంటే జపనీయుల భాషలో అధిక పదజాలం అయితే ఐదు మాత్రల పదాలతో లేదా ఏడు మాత్రల పదాలతో ఏర్పడుతుందని అలా చూస్తే పదిహేడు మాత్రల ఛందస్సు అన్న దాని కన్నా మూడు మాటల కూర్పు అన్నది బాగా గమనించాలి. ఆ మూడు మాటలూ ఒక వాక్య నిర్మాణంలో ఒదిగే మాటలు కావు. అవి మూడు మూడు ధ్వన్యాత్మక సంకేతాలు. ఆ మూడింటి చుట్టూ ఏర్పడగల వ్యాకరణాన్ని తుడిచి, పూల గుత్తిలో మూడు పువ్వుల్లాగా ఆ పదాల్ని ఒకే చోట చేర్చినప్పుడే అది హైకూ, తెలుగులో ఎక్కువ హైకూలు ఇలానే రచించబడ్డాయి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.89
www.ijmer.in

"కవి ప్రకృతితో తాదాత్మ్యం చెందినప్పుడు కలిగిన అనుభూతిని వ్యక్తీకరించే సంక్షిప్త కవితల్ని' హైకూ ' " అని ఇస్మాయిల్ గారు నిర్వహించారు. దీనిని బట్టి చూస్తే' హైకూ ' నూ, ప్రకృతిని విడదీయలేని బంధం అని చెప్పవచ్చు.

హైకూలో ఉండేది మూడు పాదాలైనా బరువైన సామాజిక స్పృహను పాఠకుని హృదయం పై ముద్రించడంలో ఏ కవితా ప్రక్రియకు తీసుకోదు.

ఎస్.ఆర్. పృధ్వి రాసిన కొన్ని హైకూలను పరిశీలిద్దాం:

చురకత్తుల
ముచ్చట్లు మురిపెంగా
నెత్తురాశించి"

ఈ హైకూ లో మూడు పాదాలలో ఐదు,ఏడు, ఐదు మొత్తం పదిహేడు అక్షరాల రూపంలో సరిపోతున్నాయి. కానీ గణ విభజన చేస్తే 24 మాత్రలు వస్తున్నాయి. భావపరంగా ముచ్చటగా మురిపెంగా ఉన్న మాటలు పదునైన కత్తులుగా నెత్తురును పారిస్తున్నాయి అనే భావాన్ని తెలియజేస్తున్నాయి.

పృధ్వి రాసిన మరో ' హైకూ 'ను పరిశీలిద్దాం:

అమరావతి
గత వైభవ చిహ్నం
చిగురిస్తుంది

ఈ హైకూ లో మూడు పాదాలలో ఐదు,ఏడు,ఐదు మొత్తం పదిహేడు అక్షరాలు వున్నాయి. కానీ మాత్రలు గా విభజించి చూస్తే 24 మాత్రలు ఉన్నాయి. భావ పరంగా ' అమరావతి ' పేరు గత వైభవానికి చిహ్నంగా ఉంది. అలాంటి వైభవం నేటి అమరావతి సంతరించుకుంటుంది. అనే అభిప్రాయాన్ని ఈ హైకూ లో కవి వివరించండి జరిగింది.

పృధ్వి రాసిన మరో ' హైకూ 'ను పరిశీలిద్దాం:

చిలిపితనం

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.89
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

బుగ్గను చిదిమింది

ఎంత ఆనందం

ఈ హైకూ లో మూడు,పాదాలలో ఐదు,ఏడు,ఐదు మొత్తం పదిహేడు అక్షరాల రూపంలో సరిపోతున్నాయి. కాని మాత్రలుగా విభజించి చూస్తే 24 మాత్రలు ఉన్నాయి. భావ పరంగా మనిషి చిలిపి ఆలోచనతో చిన్నారి జీవితాన్ని బలిగొని ఆనందం పొందిన భావం వ్యక్తం అవుతుంది.

ఈ విధంగా హైకూ అనే ప్రక్రియ జపాన్ ప్రభావంతో తెలుగులోకి వచ్చి తన చిట్టి కవితలతో అందంగా తాత్విక, చారిత్రక, సామాజిక అంశాలను వ్యక్తం చేయడానికి ఒక సరికొత్త ప్రక్రియగా తెలుగు సాహిత్యం లోకి అవతరించిందని చెప్పవచ్చు.